రాగం : హరికాంభోజి (28వ మేళకర్త రాగం) (క) ఖమాజ్‌థాట్ (హిం)
తాళం : త్రిస్రఏక (క), దాద్రా (హిం)

రచన : కీ॥శే॥ కోపల్లె శివరాం
సంగీతం : ఎల్. నిర్మల్ కుమార్
గానం : ఎం. చిత్తరంజన్

# 18. ఏడు కొండలపైకి ఎక్కాలి

ప॥ ఏడుకొండలపైకి ఎక్కాలి - ఎంకన్న పాదాలు మొక్కాలి

గోవిందనామాలు పలకాలి - మా పిలుపులో ఆసామి కులకాలి

గోవిందా గోవిందా వేంకట రమణ గోవిందా

ఏడు కొండల వేంకట రమణ గోవిందా గోవిందా

చ॥1 ఓ..... ఈ దూరవాసులు నీ చరణదాసులు - ఇడలేరు నీ వడ్డికాసులు

నిను తలచిన చాలు పొంగే హృదయాలు - నీ పూజకు విరిసే కుసుమాలు

ఆ.... శ్రీదేవి వలపుతో అలమేలు అలకతో - బంధించే సరసాల వేళ

దరిశించి తరియించ రావాలి - ఈ హృదయకుసుమాలు తేవాలి

॥గోవింద నామాలు పలకాలి॥

చ॥2 ఓ... పెదవుల రాజిల్లు నవ్వుల హరివిల్లు - దీనులపై దీవెనలే జల్లు

నీ చల్లని కళ్ళు వెన్నెల పొదరిళ్ళు - నీ చూపే దయచూపే యిల్లు

ఆ... నిను చేరలేము నిను వీడలేము - మా మనసే కోవెల చేసేము

ఆ కొండ దిగి నువ్వు రావాలి - గుండెల్లో కాపురము చేయాలి

॥గోవింద నామాలు పలకాలి॥